# కథావార్షిక

## 2012





## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| కథా సింహావలోకనం – ఒక కథా సమయంలో... | డా॥ వి.చంద్రశేఖరరావు | – | 9 |
| దేవుణ్ణి అటకాయించిన మనిషి | మెహర్ | – | 32 |
| ఒక దళారీ పరాభవం | జి.ఉమామహేశ్వర్ | – | 40 |
| గోమెజ్ ఎప్పుడోస్తాడో | వేలూరి వెంకటేశ్వరరావు | – | 54 |
| కాళాపు | మన్నం సింధుమాధురి | – | 64 |
| కొన్ని నక్షత్రాలు కాసిన్ని కన్నీళ్ళు | విమల | – | 76 |
| వాగ్మూలం | స్వాతికుమారి | – | 92 |
| కాకికి కడవెడు | స.వెం.రమేశ్ | – | 98 |
| కథలు లేని కాలం | ఓల్గా | – | 112 |
| దావత్ | మహమ్మద్ ఖదీర్‌బాబు | – | 124 |

వచ్చినప్పుడే తెలుగు కథ మరింత బలంగా యెదుగుతుంది. అయితే గత పన్నెండేళ్ళ అనుభవంతో అటువంటి విమర్శలు వెలువడనేలేదని చెప్పడానికి విచారిస్తున్నాము.

యీ కథల యెన్నికను కథకులు వొక పోటీగా భావించడం గూడా సబబు గాదు. రచనకు మూలభూతమైన అంశాలను రచయితలే మరచిపోవడం భావ్యం గాదు. వ్యక్తికంటే రచనా, రచనకంటే సమాజమూ గొప్పవన్న సత్యాన్ని మరచిపోగూడదు. తన అనుభవ పరిధిలో కొచ్చిన విషయాల్ని, చిత్తశుద్ధితో, కళాత్మకతతో వొక నిష్కామకర్మగా కథకుడు కథగా మలుస్తాడు. ఆ రచన పాఠకులకందరికీ అందాలని ఆశిస్తాడు. 'కథావార్షిక' సంకలనంలో యెన్నికయినప్పుడు ఆ కథ చాలా మంది పాఠకులకు అందుతుంది కాబట్టి తన రచన యెన్నికగావాలని కోరుకోవడంలో తప్పు వుండదు. అయితే అలా యెన్నిక గాకుండా పోతున్న కథల్ని గుర్తించి పాఠకలోకానికి పరిచయం చేయవలసిన కర్తవ్యం యెవరిదో విమర్శకులూ, కథకులూ గుర్తించాలి. పైగా యీ కథా సంకలనాల్లోకి చేరడమే పరమావధిగా భావిస్తూ, వాటికంటూ వున్న ధోరణుల్లోనే కథలు రాయాలనుకునే కథకులు యెక్కువవుతున్నారనీ, యిది తెలుగు కథ సహజ పురోగమనానికి అడ్డంకుగా తయారవుతోందనీ, విమర్శకులు హెచ్చరి స్తున్నారు.

పోటీల స్పృహలేని ప్రశాంత వాతావరణంలోనే అత్యుత్తమమైన సృజన వెలువడు తుందనే నిజం మా పనిని గురించి తరచి చూసుకోవల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. సమాజంలోని రుగ్మతలనూ, వ్యక్తి మనస్తత్వంలోని వైచిత్రినీ గమనించడంలో దృష్టిని కేంద్రీకరించవలసిన రచయిత తాత్కాలిక, స్వార్థ ధోరణులకు తలవంచే వాతావరణాన్ని తయారు చేయడం భావ్యం గాదు.

పైన పేర్కొన్న పరిమితుల వల్ల కథావార్షిక మళ్లీ వొకసారి తాను చేస్తున్న పనిని గురించి పునరాలోచించుకోవలసి వస్తోంది. కాలానుగుణంగా సాహిత్య ధోరణులు మారినట్టే, సాహిత్య సంస్థల నిర్వహణలు కూడా మారడం అవసరమే! యీ సంధి ఘట్టంలో మా యీ పని మరింత ఫలప్రదంగా, నికార్సుగా జరగడానికి తోడ్పడవలసినదిగా సాహితీవేత్తలనూ, పాఠకులనూ కోరుకుంటున్నాము.

కథ సింహావలోకనాన్ని నిర్వహిస్తున్నకథకులు, విమర్శకుల చిత్తశుద్ధీ, పూనిక మాకెంతో స్ఫూర్తిదాయకంగా వుంది. యీ సంవత్సరం యీ పనిని తనదైన విశిష్టమైనరీతిలో వెలయించిన ప్రసిద్ధ కథకులు డా. వి.చంద్రశేఖరరావు గారికి మా కృతజ్ఞతలు. 'కథాకోకిల' పురస్కారానికి నిర్ణేతలుగా వున్న సింగమనేని నారాయణ గారికీ, ఆర్.ఎం.ఉమామహేశ్వరరావు గారికీ యీ సంవత్సరం 'కథావార్షిక' ఆవిష్కరణ సభను నిర్వహిస్తున్న కృష్ణగిరి జిల్లా రచయితల సంఘం (హోసూరు) వారికి మా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు.

–సంచాలకుడు–



# మరోసారి కథావార్షిక....

ప్రతి సంవత్సరమూ వెలువడే కథా సాహిత్యాన్నంతా విశ్లేషించే సింహావ లోకనాన్ని నిర్వహించబడమన్నదే కథా వార్షిక ప్రధానోద్దేశం. అలా సమకాలీన సాహిత్య ధోరణులను గుర్తించడమూ, ఆయా సంవత్సరాల్లో వెలువడిన మంచి కథా సాహిత్యాన్నంతా విమర్శ రూపంలో భద్ర పరచడమూ, సాహిత్య సింహావలోకనాల వల్లే సాధ్యమవుతుంది. ప్రచురణ ప్రారంభించిన రెండవ సంవత్సరం నుంచీ, వార్షిక సింహావలోకనాని కనుబంధంగా, కొన్ని మంచి కథలు ప్రచురించడం ప్రారంభించాము. వస్తువూ, శిల్పమూ రెండూ చక్కగా అమరిన కథలనన్నింటినీ - వాటి సంఖ్య యెక్కువైనా, తక్కువైనా, - ప్రచురించాలన్నదే సంకల్పం. యే రకమయిన అధ్యయనానికైనా, యెన్నికకయినా మానవ పరిమితులుండనే వుంటాయి. కానీ గడచిన పన్నెండేళ్ళుగా, చిత్తశుద్ధితో, నిర్మోహకరమైన పద్ధతిలో యీ కథలను ప్రచురించామన్న సంతృప్తీ, నమ్మకం మాకున్నాయి.

యిలా ప్రచురించిన కథలు భూమికగా వొక ఆరోగ్యకరమైన చర్చ జరగాలన్న మా సంకల్పం మాత్రం నెరవేరలేదు. 'కథా వార్షిక' ప్రచురణ తర్వాత కొన్ని పత్రికల్లో సమీక్షలు వెలువడడం మినహా మరే యితరమైన చర్చ గానీ విమర్శ గానీ జరగనే లేదు. ఉత్తమ కథగావడమన్నది కేవలం వార్షిక సంకలనంలో చోటు చేసుకోవడమన్న అర్హతపైన మాత్రమే ఆధారపడి వుండదు. అది యెందుకు మంచి కథగా భావించబడుతుందో నిర్మొహమాటంగా నిష్కర్షగా తేల్చి చెప్పడం యెంతో అవసరం. బలహీనమైన అద్దాల మేడలో తలదాచుకోవడానికీ, చర్చలూ విమర్శలూ తాకకుండా మంచి కథగా గుర్తింపు పొందడానికీ తేడా వుండదు. నిజాయితీ కలిగిన విమర్శలు

❊

# Katha Varshika

A review on Telugu Short Stories Published in 2012 by
Dr. V.Chandrasekhara Rao
&
Story Writers of Katha Varshika 2012
G.Uma maheswar, Veluri Venkateswara Rao,
Mannam Sindhumadhuri, Vimala,
Mehar, Swathikumari, Sa.Vem. Ramesh
Olga & Mohamad Kadir babu

© Katha Varshika - Madhuranthakam Rajaram Sahithya Samstha

Chief Editor
Madhuranthakam Narendra

First Published: May 2013

by Madhuranthakam Rajaram Sahithyasamstha
15-54/1, Padmavathi Nagar,
Tirupati West - 517 502
Phones : 2241588

Cover Paintings by Penchaladas
DTP: Girivarma

Printed by
Sri Sri Printer, 9490634849

Copies Available at
Dr. M.Narendra 15-54/1, Sri Padmavathi Nagar,
Tirupati - 2.
Visalandhra Publishing House (All Branches)
Ashok Book Shop, Vijayawada,
Navodaya Book Shop, Hyderbad.

Price
Ordinary Edition Rs. 60/- Libraray Edition Rs. 100/-

# కథావార్షిక

## 2012

సంచాలకుడు

మధురాంతకం నరేంద్ర

మధురాంతకం రాజారాం సాహిత్య సంస్థ

15-54/1, పద్మావతినగర్,

తిరుపతి వెస్ట్ - 517 502.

ఫోన్: 2241588.



# దేవుణ్ణి అటకాయించిన మనిషి

–మెహర్



'దేవుడు మరణించాడు' అంటాడో తత్వవేత్త.... దేవుడు నా స్నేహితుడంటాడో రచయిత. దేవుడు చేసిన అపసవ్యపు పనుల్ని సరిచేయడమే తన బాధ్యత అంటున్నాడో వ్యక్తి యీ కథలో.... మనుషులతో చెలగాటమాడే దేవుడితో యుద్ధం ప్రకటిస్తున్నాడు...

అతణ్ణి మొదట గౌస్ మియా హోటల్లో చూసాను. ఆ రోజు జరిగిన గలాటాలో అతను పోషించిన పాత్ర అంత తొందరగా మర్చిపోగలనా! ఆ హోటలుకేదో వేరే పేరు వుంది, ఏదో ఫలానా 'కెఫె' అని పైన రాసి వుంటుంది గానీ, పెయింటూడొచ్చేసి చదవడానికి రాదు. అందరూ గౌస్ మియా పేరుతోనే దాన్ని పిలుస్తుంటారు. ఈ చిన్న మురికి హోటల్లో ఇరానీ చాయీ, ఉస్మానియా బిస్కట్లూ, సమోసాల్తో పాటూ, చవగ్గా భోజనం దొరుకుతుంది. రుచుల పట్టింపు లేకుండా కడుపు నిండడమే ముఖ్యమయిన వాళ్ళు యిక్కడ తింటారు. గోడకోమూల గౌస్ మియా నెత్తి పైన తగిలించిన టీవీలో ఏదొస్తే అది చూస్తూ నాలిక మించి ఏం లోపలికి వెళ్తుందన్నదన్న ఎరుక లేకుండా పొట్ట నింపుకోవచ్చు. భోజనమైం తర్వాత పక్కనే వున్న పాన్‌బడ్డీలో సిగరెట్ తాగితే అంతా ఒకటే రుచి. నేనుండే సందు చివర్నే ఈ హోటలు కావటంతో నా అన్న పానాదులన్నీ దాదాపు యిక్కడే అయిపోతాయి.

ఆ రోజు అలాగే టీవీ చూస్తూ సమోసా పుణుకుతున్నాను. ఈలోగా ఐదుగురు అట్టహాసంగా లోపలికి వచ్చారు. హోటలంతా కలయజూస్తున్నారు. అదెంత హోట లుందని అదేపనిగా కలయజూడ్డానికి! వాళ్లక్కావాల్సిన వాళ్ళెవరో వెంటనే కనపడ్డారు. ఓ మూల కూర్చుని చాయి తాగుతున్న ఆ ఇద్దరు కుర్రాళ్లూ కూడా వీళ్లని చూడనే చూసారు. వెంటనే కప్పులు కింద పెట్టి లేచారు. బల్లల మధ్య నుంచి పారిపోయే ప్రయత్నం చేసారు. కానీ ఆగంతుకులు వెంటనే చుట్టూ కాసేసారు. అప్పటికీ ఇద్దర్లో ఒక కుర్రాడు టిఫిన్లూ, టీలూ సర్వు చేసే పెద్ద కిటికీలాంటి కంతలోంచి వంటగదిలోకి దూకి వెనక తోవ గూండా పారిపోయాడు. ఒకడు మిగిలిపోయాడు. ఈ ఐదుగురూ వాణ్ణి చుట్టుముట్టేసారు. వాడి మొహంలో భయం లేదు సరికదా, ఎవడో శంకరన్న పేరు చెప్పి బెదరిస్తున్నాడు. వీళ్లు "క్యా బతాయెగారే తెరీ మాక్కీ..." అని మొదట చెంపలు వాయించడంతో మొదలు పెట్టి, తర్వాత బల్లల మూల కుదేసి తన్నుల్లోకి దిగారు. అందరితోపాటూ నేనూ లేచి నా ప్లేటు సమోసాతో సహా బయట పాన్ షాపు దగ్గరకొచ్చేసాను. తింటూ చూస్తున్నాను. మా బస్తీలో అడపాదడపా యీ గొడవలు మామూలే. ఒకళ్లొస్తారు, సంఖ్యలో తక్కువున్న యింకొకళ్లని యిలా కొట్టిపోతారు. ఈ దెబ్బలుతిన్నవాళ్ళు మళ్లా రెండ్రోజులకు సంఖ్యాబలం కూడగట్టుకుని మొదటివాళ్ల మీదకి పోట్లాటకి వెళ్తారు. గౌస్ మియా కౌంటరు వెనక నుంచి లేచి వచ్చి బూతులు తిడుతున్నాడు. బయటికి పోయి కొట్టుకొమ్మని అదిలిస్తున్నాడు. వాళ్ళు గౌస్ మియాని పట్టించుకోకపోలేదు. కానీ, "నువ్వుండన్నా యీ నాకొడుకు..." అనేదో సర్ది చెప్తూనే,

ఆ కుర్రాణ్ని బాదుతున్నారు. యింతలో అక్కడ ఊహించనిది ఒకటి జరిగింది. అంతదాకా నేను గమనించ లేదుగానీ నా ఎదుట టేబిల్ మీదే కూర్చుని ఓ బక్కపలచని రోగిష్టి మనిషి దాల్చావల్ తింటున్నాడు. కష్టమర్లందరూ గొడవకి బయటకొచ్చేసారు గానీ అతను అక్కడే కూర్చుని వున్నాడు. ఇప్పుడు ఉన్నట్టుండి లేచాడు. తిన్నగా ఆ గలాటా మధ్యలోకి వెళ్లి తన్నుల తింటున్న కుర్రాడికి తను అడ్డబడిపోయాడు. కాళ్లా వేళ్లా పడి బతిమాలడం మొదలుపెట్టాడు కొట్టవద్దని. "తూ కౌన్ రే" అంటూ అతణ్ణీ కలిపి కొడుతున్నారు వీళ్లు. చిత్రమేమిటంటే, అప్పటిదాకా తన్నులు తింటున్న కుర్రాడు కూడా ఇతణ్ణి తన మీద నుంచి లెమ్మని విదిలించుకుంటున్నాడు. అందరికీ కాసేపట్లోనే అర్థమైంది, అతనికీ ఈ గొడవకీ ఏ సంబంధమూ లేదని. సంబంధం లేని వాణ్ణి ఉత్తపుణ్యానికి వాళ్లు మాత్రం ఎంతని తన్నుతారు. గొడవాపి "అరె తూ బీచ్ మే క్యుం ఆతారే" అని అయోమయం మొహాల్తో అతణ్ణి అడుగుతున్నారు. తప్పుకోపోతే చస్తావని బెదిరించారు. అతను మాత్రం కన్నీళ్లు కార్చేస్తూ "అన్నా మనం మనం... వద్దన్నా... బాధపెట్టుకోద్దన్నా...!" అని వాళ్ల కాళ్లు పట్టుకుంటూనే వున్నాడు. ఈ అదను చూసుకుని అప్పటిదాకా తన్నులు తిన్న కుర్రాడు చటుక్కున టేబిల్స్ మీద ఎక్కి ప్లేట్లు ఎడాపెడా తన్నేస్తూ పరిగెట్టి మా మధ్య నించి సందు చేసుకుని రోడ్డు మీదకి పారిపోయాడు. ఆగంతుకులకి యింకా తమ కాళ్ల దగ్గర దేకుతున్న అతణ్ణి ఏం చేయాలో తెలియలేదు. అతను కలగజేసుకోనంతవరకూ యీ సన్నివేశంలో తాము హీరోలు, యిప్పుడు విలన్లు. "అరె పోరా భయ్ పాగల్‌గా!" అని అతణ్ణి తమ కాళ్లతో పక్కకి నెట్టేసి బయటికి నడుచుకుపోయారు. గందరగోళం సద్దుమణిగింది. అందరం లోపలికి వెళ్ళాం. అతను వళ్లు దులుపుకుంటూ లేచి మళ్లీ తన కంచం దగ్గరకొచ్చి కూర్చున్నాడు. ఎవరో అతణ్ణి పిచ్చోడివా అని అడిగారు. యింకెవరో, అతని మంచికే అన్నట్టు బండబూతులు తిట్టారు. అతను తింటూనే తన జాలి గొంతేసుకుని అందర్నీ ఉద్దేశించి మాట్లాడటం మొదలు పెట్టాడు. అందరూ ఒక అమ్మకి పుట్టిన కొడుకులమే అన్నా అంటూ మొదలెట్టి మమ్మల్నీ, రోడ్డు మీద ట్రాఫిక్‌నీ, చూపుకందని నగరాన్నీ, పరివ్యాప్త సప్త సముద్రాల్నీ, కక్ష్యలో తిరిగే భూమినీ అంతట్నీ తనతో కలిపేసుకుని ఏదో పిచ్చి వాగుడు వాగాడు. కాసేపటికే అందరూ అతణ్ణి పట్టించుకోవడం మానేసారు. గౌస్ మియా టీవీలో ఏదో ఛానెల్ మార్చాడు. నా ధ్యాస అటు మళ్ళింది.

తర్వాత మళ్లీ చాన్నాళ్లకి గానీ అతను నాకు కనపడలేదు. సిటీలో ఒకసారి తారసపడిన ఏ యిద్దరి అపరిచితుల త్రోవలూ మళ్లీ ఎప్పుడుకోగాని దగ్గరకు రావు. అలా వచ్చేటప్పటికి అవతలివాళ్లని ఎపుడైనా కలిసామని కూడా మర్చిపోతాం. వాళ్లు మళ్లీ మనకు అపరిచితులే అయిపోతారు. కానీ అతణ్ణి కలిసిన సందర్భం నన్ను తొందరగా మర్చిపోనియ్యలేదు. పైగా అతణ్ణి రెండోమారు కలిసింది కూడా ం సాధారణంగా కథల్లో కృతకంగా అనిపించే కాకతాళీయతతో దాదాపు అలాంటి సందర్భంలోనే.

నేను ఉద్యోగానికి లోకల్ రైల్లో పోవాలి. మా బస్తీ స్టేషనులో లోకల్ రైళ్లు మాత్రమే ఆగుతాయి. రాత్రి సమయాల్లో అది దాదాపు నిర్మానుష్యంగా వుంటుంది. ఒక రోజు

రాత్రి రైలు దిగి వస్తుంటే అల్లంత దూరంలో ప్లాట్ఫాం మీద జనం గుంపుగా కనిపించారు. దగ్గరికి వెళ్లేసరికి మళ్లీ అతనే! మళ్లీ ఏదో గలాటాలోనే! ఇప్పుడు పాత్రధారులు యిద్దరే. ఒకడు తన్నేవాడు, ఒకడు తన్నించుకునేవాడు. తన్నుతున్నది ఒక తెల్లగడ్డం పంజాబీ ముసలాయన. తన్నించుకునేవాడు అతను. ఇద్దరూ బలహీనులే. కాబట్టి చుట్టూ వున్న వాళ్ళు తొందరగానే, తమకు వినోదపు మోతాదు చాలినంత అందిందనుకోగానే, కలగజేసుకున్నారు. ఈ తెల్లగడ్డం ముసలాయన నాకు ఓ పది రోజుల్నించీ ఈ స్టేషన్ ప్లాట్ఫాం మీదే కనిపిస్తున్నాడు. అతను ఉత్తరాది వాడని, ఈ ప్రదేశానికి కొత్త అని చూస్తేనే తెలుస్తుంది. ఏదో రైలు తప్పి జేబులో డబ్బుల్లేక ఇక్కడ దిగి వుండచ్చని నేననుకున్నాను. నా కంటపడిన తొలి రోజుల్లో తెల్లని బట్టల్లో మల్లెపూవులా వున్నాడు. ఆరడుగుల ఎత్తూ, దబ్బపండులాంటి ఛాయతో వుంటాడేమో... ఆ కచరా పరిసరాల్లో మరీ కొట్టొచ్చినట్టు కనపడేవాడు. పంచెకున్న పటకాలో తోలు తొడుగున్న ఓ చురకత్తి కూడా కనపడేది. కానీ చూస్తుండగానే కొన్ని రోజుల్లోనే అతని దర్జా వడలిపోయింది. పరిస్థితి అధ్వాన్నమయిపోయింది. ప్లాట్ఫాం చివర చీకటిలో రాత్రుళ్ళు గుడుంబా తాగడానికొచ్చే బస్తీ జనం కొందరు ఆయన్ని ఏడిపించడం మొదలుపెట్టారు. పట్టుసడలిన వృద్ధ శరీరం పట్టుసడలని పంజాబీ దర్పాన్ని కాపు కాయలేకపోయింది. వాళ్లు అతని చురకత్తిని కూడా లాగేసుకున్నారు. చూస్తుండగానే మల్లెపూవులా వుండేవాడల్లా, చెత్తకుండీలో నివసించేవాడిలా తయారయాడు. ం నేను దగ్గరకు వెళ్లేసరికే ముసలాయన్ని వెనక్కి లాగారు. ముసలాయన మాంచి వేడి మీద వున్నాడు. ఎవర్నీ తన మీద చేయి వేయనివడం లేదు. ఎవర్నీ దగ్గరకు రానివ్వడం లేదు. తను 'దరోగా' చేసి రిటైరయ్యాననీ, దగ్గరకొస్తే చమ్డాల్లేవదీస్తాననీ పంజాబీలో బెదిరిస్తున్నాడు. అందరూ యిదెక్కడి గోల అని నవ్వుకుంటూ పక్కకి తొలగిపోతున్నారు. ఆయన్నెందుకు కెలికావని అతణ్ణి తిడుతున్నారు. అపుడే మరో అనూహ్య సన్నివేశం జరిగింది. అతను ప్రయాసగా లేచి నిలబడ్డాడు. ముసలాయన దగ్గరికి వెళ్లాడు. ముసలాయన తర్జని చూపించి బెదిరిస్తూనే వెనక్కి అడుగులు వేసాడు. అతను తన జేబులోంచి డబ్బుకాయితాలు తీసి, ముసలాయనకి యివ్వచూపాడు. ఇది ఊహించని ముసలాయన అపనమ్మకంతో ఆగాడు. కాసేపు డబ్బుల వంకా అతని వంకా మార్చి మార్చి చూసాడు. ఉన్నట్టుండి డబ్బులు లాక్కుని, తన మురికి జుబ్బా జేబులో కుక్కుకుంటూ, సణుక్కుంటూ వెనుదిరిగి వెళిపోయాడు. అదే ఆ ముసలాయన్ని నేను చివరిసారి చూడటం. ఆ డబ్బుల్తో ఎక్కడికి చేరాలో అక్కడికి చేరి వుంటాడనుకుంటాను.

అపుడే చీకటి ప్లాట్ఫాం మీదకి వెలుగు తివాచీ పరుస్తూ లోకల్ ట్రయిన్ రావడంతో చుట్టూవున్నవాళ్లలో చలనం వచ్చింది. గొడవసంగతి వదిలేసి రైలెక్కే హడావుడిలో పడ్డారు. అతనికి దెబ్బలు గట్టిగానే తగిలాయనుకుంటా కాస్త కుంటుతూ నడుస్తున్నాడు. నేనూ నెమ్మదిగా పక్కనే నడిచాను. అసలేమైందని అడిగాను. "నా బాష అర్థం కాలేదన్నా ఆయినికి, ఎక్కడికెల్లాలని అడిగా, తన్నేసాడు" అని నవ్వాడు. అలాంటి అపార్థం సాధ్యమే అనిపించింది. అసలే ముసలాయన యిక్కడి మనుషుల పట్ల తీవ్రమైన అపనమ్మకంతో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1789**

* * *